RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 99 | గురువారం 13 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు జేపీసీకి..

## విపక్షాల నిరసనల మధ్య కీలక పరిణామం..





2 లో..

విదేశీ విరాళాల నియంత్రణకు సంబంధించిన ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు-2026 విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బిల్లును ఉభయ సభల సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించే ప్రతి పాదనను లోక్‌సభ ఆమోదించింది. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఈ పరిణామం చోటుచేసుకుంది. ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు--2026ను పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించే ప్రతిపాదనను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీసుకొచ్చారు. ప్రతిపాదిత కమిటీలో మొత్తం 31 మంది సభ్యులు ఉంటారు. ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు.



### బకాయిల వసూళ్లకు ఒక

## విధానాన్ని రూపొందించాలి

- కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలి
- బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలి
- మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించ
- సివిల్ సప్లయిస్ శాఖపై సీఎం సమీక్షా సమావేశం

వివరాలు 2లో..

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు.



### ప్రతిపక్షాలది అరాచక

## మనస్తత్వం: బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్

పార్లమెంట్ సమావేశాలను వరుసగా అడ్డుకుంటూ, కీలకమైన ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా విపక్షాలు వ్యవహరిస్తున్న తీరుపై అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ప్రతిపక్షాల ఈ ధోరణి వారి 'అరాచక మనస్తత్వాన్ని' ప్రతిబింబిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు.

2



## టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా

### బీఆర్ఎస్ హయాంలో

## నీటి వాటాల్లో తెలంగాణకు నష్టం



2

తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీ పడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

2



### పార్లమెంట్‌లో చర్చకు

## నేను సిద్ధం: అమిత్‌షా

పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు.

### వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్‌కు

## అనుమతులివ్వండి..

**కేంద్ర మంత్రిని కోరిన కాంగ్రెస్ ఎంపీలు**



2

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. తెలంగాణలో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు వికారాబాద్–కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు త్వరితగతిన అనుమతులు ఇచ్చి, పనులను వేగవంతం చేయాలని కోరారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్, ?డోర్నకల్ – గద్వాల్ (కల్వకుర్తి మీదుగా) రైల్వే లైన్, ?కల్వకుర్తి – మాచర్ల రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

### 'వందల కోట్ల విలువైన భూములు ఎలా

## దక్కించుకోవాలో నేర్పించండి'..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి 'ఏ–ఎబఎ'ను నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ–రన్.. ఫ్యామిలీ–డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు.

2



2



### నన్ను లుంగీవాలా అంటూ

## దూషించారు: జాన్ బ్రిట్టాస్

రాజ్యసభలో 'లుంగీవాలా వ్యాఖ్యలు' కలకలానికి దారి తీశాయి. బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ తనను లుంగీవాలా అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని సీపీఐ (ఎమ్) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు.

# ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు జేపీసీకి..

## విపక్షాల నిరసనల మధ్య కీలక పరిణామం..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

విదేశీ విరాళాల నియంత్రణకు సంబంధించిన ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026 విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బిల్లును ఉభయ సభల సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించే ప్రతిపాదనను లోక్‌సభ ఆమోదించింది. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఈ పరిణామం చోటుచేసుకుంది.ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు--2026ను పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించే ప్రతిపాదనను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీసుకొచ్చారు. ప్రతిపాదిత కమిటీలో మొత్తం 31 మంది సభ్యులు ఉంటారు. ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. కమిటీ తన నివేదికను 2026 శీతాకాల సమావేశాల తొలి వారంలో సమర్పించాల్సి ఉంటుంది.ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బిల్లులోని కొన్ని నిబంధనలు విదేశీ నిధులు స్వీకరించే స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థల కార్యకలాపాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లును పూర్తిగా పరిశీలించి, సంబంధిత వర్గాల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని విపక్షాలు కోరుతున్నాయి. మైనారిటీలనే లక్ష్యంగా చేసుకుని ఈ బిల్లును రూపొందించారని అఖిలేష్ యాదవ్ విమర్శించారు.



# బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి

### కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలి

### బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలి

### మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించ

### సివిల్ సప్లయిస్ శాఖపై సీఎం సమీక్షా సమావేశం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. ఈరోజు (బుధవారం) ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర,సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి,ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. మార్కెట్‌లో ఉన్న గోడౌన్‌లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నిర్దేశించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోడౌన్‌ల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోడౌన్‌ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తుంగతుర్తిలో సివిల్ కోర్టుకు స్థల పరిశీలన

### త్వరలోనే శంకుస్థాపన చేపడతాం: ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో రూ.29 కోట్లతో మంజూరైన







సివిల్ కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేపట్టారు. తుంగతుర్తి--జాతీయ రహదారి 365 పక్కన ఉన్న స్థలాన్ని శాసనసభ్యుడు మందుల సామేలు పరిశీలించారు. కోర్టు భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, నిర్మాణ పనులకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. న్యాయస్థానం అందుబాటులోకి రావడంతో తుంగతుర్తి ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభతరం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం బంగ్లాలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు

### ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నాగారం, సూర్యాపేట జిల్లా: తుంగతుర్తి నియోజకవర్గంలోని నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన













సీసీ రోడ్లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, మురుగునీటి కాలువలు, ఇతర సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన రహదారులతో గ్రామస్థులకు రాకపోకలు సులభతరం కానున్నాయని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో చర్చకు నేను సిద్ధం: అమిత్‌షా

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.బుధవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లో కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు?. వాళ్లు చర్చ జరగడానికి అంగీకరించరు. దీన్ని బట్టి ఎవరు పారిపోతున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారు' అని అన్నారు.

### అమిత్‌షా వ్యాఖ్యలకు రాహుల్‌గాంధీ కౌంటర్

అమిత్‌షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'విద్యార్థులపై లాఠీచార్జ్ ఎవరు చేశారు?. కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు?. పార్లమెంట్ ముగిసే సమయానికి అమిత్‌షా డ్రామాలు ఆడుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ చైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్ రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు.గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## బీర్ల అనితమ్మ జన్మదినం సందర్భంగా ప్రత్యేక గీతం ఆవిష్కరణ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారి జన్మదిన సందర్భంగా ఆలేరు మండలానికి చెందిన అందె అఖిల్ గారు ప్రత్యేకంగా నూతన గీతాన్ని రూపొందించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బీర్ల అయిలయ్య గారు, వారి సతీమణి బీర్ల అనిత గారి చేతుల మీదుగా ఈ ప్రత్యేక గీతాన్ని ఘనంగా ఆవిష్కరించారు..బీర్ల అనిత గారి సేవా కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సహకారం, మహిళలు, పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అందిస్తున్న చేయూతను ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించినట్లు అందె అఖిల్ తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల అనిత గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









అన్వేషనేత్రం





నకిరేకల్ నియోజకవర్గం :-

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన గురిజ నర్సింహ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

# శ్రీ కాలబైరవ స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ దంపతులు ??



నాంపల్లి దేవిబాగ్‌లోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు, శ్రీ కొండా మురళీధర్ రావు దంపతులు, కుమార్తె శ్రీమతిసుస్మితా పటేల్ (చిట్టక్క) గారు (, అల్లుడు శ్రీఅభిలాష్ పటేల్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ





సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు.




# భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు భారత ఆర్మీ సదరన్ కమాండ్ అధికారులకు తెలిపారు.



?? ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ గారు పలువురు ఆర్మీ ప్రతినిధులతో ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కూడా ఉన్నారు.?? ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి ఉన్న అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు కోరగా లెఫ్టినెంట్ జనరల్ సుముఖత వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్లకు ముందస్తుగా తెలంగాణలోని ఆయా జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేస్తామని తెలిపారు.?? దేశంలో విపత్తుల సమయంలో ఆర్మీ పోషిస్తున్న పాత్రను ముఖ్యమంత్రి గారు అభినందించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి కోరారు. ?? తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకునేలా స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తానని రాజేష్ పుష్కర్ గారు చెప్పారు. ?? కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా చారిత్రక హైదరాబాద్ నగరానికి పూర్వవైభవాన్ని తేవాలన్న పట్టుదలతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టడంపై లెఫ్టినెంట్ జనరల్ గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి మూసీ నది ప్రక్షాళన అవసరమని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్ రావు గారు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు భారత ఆర్మీ సదరన్ కమాండ్ అధికారులకు తెలిపారు. ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ గారు పలువురు ఆర్మీ ప్రతినిధులతో ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కూడా ఉన్నారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి ఉన్న అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు కోరగా లెఫ్టినెంట్ జనరల్ సుముఖత వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్లకు ముందస్తుగా తెలంగాణలోని ఆయా జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశంలో విపత్తుల సమయంలో ఆర్మీ పోషిస్తున్న పాత్రను ముఖ్యమంత్రి గారు అభినందించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకునేలా స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తానని రాజేష్ పుష్కర్ గారు చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా చారిత్రక హైదరాబాద్ నగరానికి పూర్వవైభవాన్ని తేవాలన్న పట్టుదలతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టడంపై లెఫ్టినెంట్ జనరల్ గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి మూసీ నది ప్రక్షాళన అవసరమని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్ రావు గారు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఈ రోజు 12 ఆగస్ట్ 2026 న డా. ఆరెపల్లి రాజేందర్ ం+హాఖ్రాజ (హా×ణజూౠా) స్టేట్ లెదర్ ఆర్టిజన్ కో ఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికీ గాంధీ భవన్ ప్రజావాణి లో శ్రీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీూా మానకొండూర్ మరియు టీపీసీసీ రాజ సెల్ స్టేట్ చైర్మన్ గారి తో కలసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ డైరెక్టర్ లను నియమించాలని అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే యూనిట్ మాల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకి 50 శాతం భాగస్వామ్య కల్పించాలని వెంటనే రాష్ట్రంలో రెండు మెగా లెదర్ పార్క్ ఏర్పాటు చేసి ట్రైనింగ్ పొందిన ఆర్టిసన్స్ తో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరిన ం+హాఖ్రాజ (హా×ణజూౠా) స్టేట్ ఆర్టిసన్స్ కో ఆపరేటివ్ సొసైటీ విన్నవించిన వెంటనే మినిస్టర్ గారు సానుకూలంగా స్పందించి ల్యాండ్ అలోకేషన్ (మ్యూ టేషన్) తో పాటు భూములలో సరిహద్దుకు పెన్సింగ్ అదే విదంగా రాష్ట్రంలో రెండు మెగా లేదా పార్కుల ఏర్పాటు కొరకు వెంటనే 300 కోట్లు రిలీజ్ చేసి తెలంగాణ రాష్ట్రంలోని రెండు మెగా లెదర్ పార్కులు (ట్యాన్నెల్) కరీంనగర్ రుక్మాపూర్ మరియు స్టేషన్ ఘన్పూర్, వరంగల్ లతోపాటు మిషనరీ ఉన్న జమ్మికుంట, మందమర్రి పోలేపల్లి లాంటి మినీ లెదర్ పార్క్ లను కూడా పునః ప్రారంభించాలని విన్నవించిన వెంటనే సానుకూలంగా స్పందించి వాటి అభివృద్ధి కోసం అధికారులకు ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొలుగు రాజు గారు జనరల్ సెక్రటరీ, జాన్ దర్శనం గారు ట్రెజరర్, ఎం ఐ ఎఫ్ ట్రెజరర్ రాంబాబు గారు, వైస్ ప్రెసిడెంట్స్ చిట్యాల మొగిలి గారు, నల్గొండ సైదులు గారు, హామీల్పూర్ రవీందర్ గారు, జాయింట్ సెక్రటీరీలు శివకుమార్ గారు, వశపాక నరసింహ గారు , జమ్మికుంట ఆర్టిజన్స్ ఆర్టిజన్స్ అధ్యక్షులు రామంచ రాజారాం గారు, మడిపల్లి రమేష్గారు , జన్న కొండయ్య గారు , గుమ్మడి సతీష్ గారు కే. గణేష్ గారు, రవి కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.





ఈ రోజు 12 ఆగస్ట్ 2026 న డా. ఆరెపల్లి రాజేందర్ ం+హాఖ్రాజ (హా×ణజూౠా) స్టేట్ లెదర్ ఆర్టిజన్ కో ఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికీ గాంధీ భవన్ ప్రజావాణి లో శ్రీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీూా మానకొండూర్ మరియు టీపీసీసీ రాజ సెల్ స్టేట్ చైర్మన్ గారి తో కలసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ డైరెక్టర్ లను నియమించాలని అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే యూనిట్ మాల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకి 50 శాతం భాగస్వామ్య కల్పించాలని వెంటనే రాష్ట్రంలో రెండు మెగా లెదర్ పార్క్ ఏర్పాటు చేసి ట్రైనింగ్ పొందిన ఆర్టిసన్స్ తో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరిన ం+హాఖ్రాజ (హా×ణజూౠా) స్టేట్ ఆర్టిసన్స్ కో ఆపరేటివ్ సొసైటీ విన్నవించిన వెంటనే మినిస్టర్ గారు సానుకూలంగా స్పందించి ల్యాండ్ అలోకేషన్ (మ్యూ టేషన్) తో పాటు భూములలో సరిహద్దుకు పెన్సింగ్ అదే విదంగా రాష్ట్రంలో రెండు మెగా లేదా పార్కుల ఏర్పాటు కొరకు వెంటనే 300 కోట్లు రిలీజ్ చేసి తెలంగాణ రాష్ట్రంలోని రెండు మెగా లెదర్ పార్కులు (ట్యాన్నెల్) కరీంనగర్ రుక్మాపూర్ మరియు స్టేషన్ ఘన్పూర్, వరంగల్ లతోపాటు మిషనరీ ఉన్న జమ్మికుంట, మందమర్రి పోలేపల్లి లాంటి మినీ లెదర్ పార్క్ లను కూడా పునః ప్రారంభించాలని విన్నవించిన వెంటనే సానుకూలంగా స్పందించి వాటి అభివృద్ధి కోసం అధికారులకు ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొలుగు రాజు గారు జనరల్ సెక్రటరీ, జాన్ దర్శనం గారు ట్రెజరర్, ఎం ఐ ఎఫ్ ట్రెజరర్ రాంబాబు గారు, వైస్ ప్రెసిడెంట్స్ చిట్యాల మొగిలి గారు, నల్గొండ సైదులు గారు, హామీల్పూర్ రవీందర్ గారు, జాయింట్ సెక్రటీరీలు శివకుమార్ గారు, వశపాక నరసింహ గారు , జమ్మికుంట ఆర్టిజన్స్ ఆర్టిజన్స్ అధ్యక్షులు రామంచ రాజారాం గారు, మడిపల్లి రమేష్గారు , జన్న కొండయ్య గారు , గుమ్మడి సతీష్ గారు కే. గణేష్ గారు, రవి కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దామోదర రాజానర్సింహా గారి చొరవతో టేక్మాల్ మార్కెట్ అభివృద్ధి పనులు ముమరంగా జరుగుతునందున మంత్రివర్యులు దామోదర రాజానర్సింహా గారికి ధన్యవాదములు చెప్తూ అభివృద్ధి అంటేనే కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. టేక్మాల్ మెజార్ గ్రామ పంచాయతీ మార్కెట్ లో సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న గ్రామ సర్పంచు సుధాకర్ గారు టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ సత్యం గారు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యాసి (రాజ)విభాగం కార్యదర్శి మాసనగారి నాగరాజు మాదిగ గారు, మండల సీనియర్ నాయకులు సక్క గారు మరియు ముఖ్య నాయకులూనారు.

జై కాంగ్రెస్ జై భీమ్ జై భారత్



గాంధీ భవన్‌లో ప్రజలతో ముఖాముఖి.. సమస్యల పరిష్కారానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



గారి చర్యలు గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ప్రజల నుంచి వినతులు, సమస్యలను స్వయంగా స్వీకరించారు.

సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ ,గాల్ రెడ్డి ,సంతోష్ , హైమావతి పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక


**సంపాదకీయం...**

# అనిశ్చితిలో మూడు కీలక బిల్లులు



జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగియనున్నాయి. అయినప్పటికీ విపక్షాల నిరసనలతో వాయిదాలు కొనసాగుతున్నాయి తప్ప కీలక బిల్లులపై చర్చ జరగడం లేదు. పేపర్ లీకేజీ వ్యతిరేక సవరణ బిల్లు మాత్రమే ఇప్పటివరకు ఉభయ సభల ఆమోదం పొందింది. మరో మూడు బిల్లులు ఎలాంటి చర్చలేకుండా ఆమోదం పొందగా, మరో రెండు బిల్లులు విపక్షాల నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) సవరణ బిల్లుల భవితవ్యం ఇంకా అనిశ్చితిలో కొనసాగుతోంది. సోమవారం కూడా ఈ బిల్లులు చర్చకు రాకపోవడం గమనార్హం. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన బిల్లులు ఆమోదం పొందేలా విపక్షాలు సహకరించాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు రెండు సార్లు విపక్ష నేత రాహుల్ గాంధీని కలిశారు. అయితే ఈ ప్రతిపాదిత చట్టాలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన పట్టుబట్టినట్టు ఆయా వర్గాలు తెలిపాయి. లోక్‌సభలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని, 2029 నుంచి ఇది అమలులోకి రావాలని ప్రతిపాదించారు. అలాగే లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని ప్రతిపాదించారు. ప్రతిపక్ష పార్టీలతో ప్రభుత్వం చర్చించిన తరువాత కొన్ని విపక్షాలు, మహిళా బిల్లు రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల ఆమోదం విషయంలో తమ కఠిన వైఖరి కొంత సడలించినట్టు సంకేతాలు కనిపించాయి. అయితే కాంగ్రెస్, దాని మిత్ర పక్షాల్లో ఎక్కువ పార్టీలు ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) సవరణ బిల్లును కూడా కాంగ్రెస్‌తో సహా మిగతా విపక్షాలు ఆమోదించడం లేదు. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడానికి, నియోజకవర్గాలను పునర్విభజించడానికి ప్రతిపాదించిన బిల్లును గత ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పటికీ, రాజ్యాంగ సవరణ ఆమోదానికి అవసరమైన రెండు మూడు వంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓడిపోయింది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు విషయంలో కాంగ్రెస్ వైఖరి కఠినంగా కనిపిస్తోంది. విదేశీ నిధులు పొందే సంస్థలపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడానికి, లైసెన్సు కోల్పోయిన స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకుని, వాటిని నిర్వహించే అధికారాన్ని కలిగిన కొత్త 'అధికారిక నియామక వ్యవస్థ' ఏర్పాటు చేయడానికి బిల్లులో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్‌తోపాటు విపక్షాలు, క్రైస్తవ సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాలతో నిర్మించిన ఆస్తులపై ప్రభుత్వానికి విస్తృత అధికారాలు కల్పించడంవల్ల స్వచ్ఛంద, మతపరమైన సంస్థల స్వయం ప్రతిపత్తికి ముప్పు ఏర్పడవచ్చని ఆందోళన చెందుతున్నాయి. ఈ బిల్లు, మైనారిటీలు, స్వచ్ఛంద సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని సభలో ప్రవేశ పెడితే తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదివారం కేరళలోని అలప్పుజలో ఒక కార్యక్రమంలో హెచ్చరించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ 2023 శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపిలను మోడీ ప్రభుత్వం సస్పెండ్ చేయించిందని గుర్తు చేస్తూ కనీస ప్రతిపక్షం మాత్రమే సభలో ఉన్న సమయంలో అనేక కీలక చట్టాలు ఆమోదించబడ్డాయని, అలాంటి చరిత్ర పునరావృతం కాకూడదని హెచ్చరించారు. డీలిమిటేషన్ బిల్లును డిఎంకె గతంలో వ్యతిరేకించింది. భవిష్యత్తులో కూడా దీన్ని వ్యతిరేకిస్తామని డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శిరోమణి అకాలీదళ్ ఆరేళ్ల క్రితం మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించి చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆనాటి నుంచి ఎన్‌డిఎ ప్రభుత్వానికి దూరంగా ఉంటున్న అకాలీదళ్ మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు మద్దతు తెల్పడం ముఖ్య విశేషం. ఎన్‌సిపి (ఎస్‌పి) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి వ్యాఖ్య చేయడం లేదు. బిల్లు వస్తే కూటమి భాగస్వాములతో చర్చిస్తానని ఆమె పేర్కొన్నారు. ఎఫ్‌సిఆర్ఎ బిల్లును మాత్రం ఆమె వ్యతిరేకించారు. విదేశాల నుంచి వచ్చే నిధులను ఎప్పుడూ అనుమానాస్పదంగా చూడకూడదని, ఈ బిల్లును కేంద్రం పూర్తిగా ఉపసంహరించుకోవాలని లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) పరిశీలనకు పంపాలని డిమాండ్ చేశారు. ఏక్‌నాథ్ షిండే (యుబిటి) నేతృత్వంలోని శివసేనకు చెందిన ఏడుగురు ఎంపిలు కలిసిన తరువాత లోక్‌సభలో ఎన్‌డిఎ కూటమి బలం 299 వరకు చేరుకుంది. 20 ఎన్‌సిపిఐ ఎంపిలోల ముగ్గురు ముస్లిం ఎంపిలు బిల్లుల విషయంలో ఎన్‌డిఎ అధికార కూటమికి మద్దతు ఇవ్వడం పట్ల తమ వైఖరి ఏమిటో ఇంకా స్పష్టం చేయడం లేదు. ప్రస్తుత లోక్‌సభలోని సభ్యుల సంఖ్య ఆధారంగా రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి అవసరమైన 360 ఓట్లకు ప్రభుత్వం ఇంకా చాలా దూరంలో ఉంది. సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన నాలుగు బిల్లులు ట్రైబ్యునల్ సంస్కరణల బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్, గనులు, ఖనిజాల సవరణ బిల్లు, కేరళ పేరు మార్పు బిల్లు, నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ బిల్లు ఆమోదం పొందాయి. పార్లమెంట్ సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగిసి పోతున్న తరుణంలో ముఖ్యమైన మూడు కీలక బిల్లులపై ప్రభుత్వం ఎంతవరకు చర్చిస్తుందో ఇప్పుడు ఆసక్తిగా మారింది. ప్రతిపక్షాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నా ఫలించడం లేదు. పార్లమెంట్‌లో ప్రతిష్టంభన ఇలాగే కొనసాగితే ఈ సమావేశాల్లో ఈ మూడు బిల్లులు ఆమోదం పొందడం కష్టమే.




# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

**గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం**

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**


**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్లలో పారదర్శకత ఏదీ.....?

ధ్రువపత్రాలు సరిగ్గా లేకున్నా దరఖాస్తుల స్వీకరణ..అర్హులైన విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం...!




**జగిత్యాల జిల్లా,( అన్వేషనేత్రం),ఆగస్టు 12.**

జగిత్యాల జిల్లా చెల్గల్‌లో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్ ప్రక్రియపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జగిత్యాల పట్టణంలోని పాత ఎస్పీ కార్యాలయం, ధరూర్ క్యాంపు ప్రాంగణంలో తాత్కాలికంగా అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతోంది.

అయితే దరఖాస్తుల స్వీకరణ, ధ్రువపత్రాల పరిశీలన విషయంలో అధికారుల నిర్వహణ, పర్యవేక్షణ లోపాలు కనిపిస్తున్నాయని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోయినా దరఖాస్తులను స్వీకరిస్తున్నారని, ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికావడం లేదని ఆరోపిస్తున్నారు.

దీంతో అర్హతలేని దరఖాస్తులు సైతం భారీ సంఖ్యలో చేరుతున్నాయని, ఫలితంగా వేలాదిగా అప్లికేషన్లు పేరుకుపోతున్నాయని పేర్కొంటున్నారు. ఇలా దరఖాస్తుల సంఖ్య పెరగడం వల్ల నిజంగా అర్హత కలిగిన విద్యార్థులకు అడ్మిషన్ విషయంలో అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

మరోసారి ధ్రువపత్రాల పరిశీలన చేయాలి

ఇప్పటికైనా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మరోసారి సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా లేని ధ్రువపత్రాలు కలిగిన దరఖాస్తులను తొలగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.అర్హత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూ, పూర్తిగా పారదర్శకంగా అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు తక్షణమే స్పందించి దరఖాస్తుల పరిశీలనపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడం అభినందనీయం

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :12 ( అన్వేషనేత్రం):**

పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 40 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన సమయంలో చికిత్స పొందలేకపోతున్నారని అన్నారు. అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని సూచించారు.



కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంటి సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్‌రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కాంగ్రెస్ నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్, 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు భూక్యా మహేష్, నరేష్ పిల్లే, వంశీ, వెంకన్న, రాజబాబు, సంపత్, సాయి, సంజయ్, శ్రీను, బషీర్, సైదాబీ, రఫీ, కరుణాకర్, ప్రతాప్, రమేష్, వార్డు జవాన్ శ్రావణ్, వార్డు ఆఫీసర్ సత్య, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, శంకర్, నిప్పి తదితరులు పాల్గొన్నారు.






మా తల్లి గారైన పెదగాని సోమక్క గారి దశదినకర్మ 15/08/2026 రోజున కావున ప్రింట్ అండ్ మీడియా ప్రెస్ మిత్రులందరికి పార్టీ శ్రేణులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు నా అభిమానులకు అందరికీ ఇదే మా ఆహ్వానం తప్పకుండా రాగలరు మీ పెదగాని సోమన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు టీఎంయూ గౌరవ అధ్యక్షులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారి తల్లి గారైన పెదగాని సోమక్క గారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టి.ఎం.యు వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి వారు జు అశ్వద్ధామ రెడ్డి గారు, వారి వెంట రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య గారు, సోషల్ మీడియా రాజకుమార్ గారు, తొర్రూర్ డిపో సెక్రటరీ రవీందర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్నగారు, వెంకటేశ్వర్లు గారు, చైతన్య కుమార్ గారు, మల్లికార్జున్ గారు, బి కే స్వామి గారు, పద్మయ్య గారు మరియు రమేష్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# రెండు దొంగతనం కేసుల్లో నిందితులకు మూడేళ్ల జైలు.. ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, ఆగస్టు 12 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

దొంగతనాలకు పాల్పడిన నిందితులకు న్యాయస్థానం మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాక్టర్ బ్యాటరీలు, ద్విచక్ర వాహనం చోరీ కేసుల్లో ఈ తీర్పు వెలువడింది. నేరాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కనగల్ పోలీస్ స్టేషన్ నేర సంఖ్య 118/2024, సీసీ నంబర్ 969/2025 కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 303(2) సెక్షన్ కింద సముద్రాల కృష్ణ, షేక్ టిప్పు సుల్తాన్‌లను న్యాయస్థానం దోషులుగా నిర్ధారించింది. వారికి మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడు రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అలాగే కనగల్ పోలీస్ స్టేషన్ నేర సంఖ్య 115/2025, సీసీ నంబర్ 955/2025 కేసులో బీఎన్ఎస్ 305(బి) సెక్షన్ కింద సముద్రాల కృష్ణకు మూడేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఇదే కేసులో మరో నిందితుడు షేక్ టిప్పు సుల్తాన్‌ను న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసుల్లో సమర్థంగా దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి కనగల్ ఎస్ఐ పి. విష్ణుమూర్తి, ప్రస్తుత ఎస్ఐ కె. రాజీవ్ రెడ్డి, సహాయ ప్రభుత్వ న్యాయవాది ఎన్. కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్, కానిస్టేబుళ్లు వై. నాగేశ్, ఎన్. మల్లికార్జున్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరాల దర్యాప్తులో నాణ్యతను మరింత పెంచి, నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా విలువైన వస్తువులు, వాహనాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.



# భాజాపా ఓబీసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పిన్నం బ్రహ్మాచారి

**-ఆర్ఎస్ఎస్ లో శిక్షణ,సాధారణ బూత్ స్థాయి కార్యకర్తగా,మండల ఉపాధ్యక్షులుగా,నేడు జిల్లా కార్యవర్గంలోకి**

**-క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీలో సేవలు**

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం:**



మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన పిన్నం బ్రహ్మాచారి భాజాపా ఓబీసి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నుండి మొదలు, బూత్ స్థాయి నుండి భాజాపాలో బాధ్యతలు నిర్వర్తించి,మండల ఉపాధ్యక్షులుగా క్రమశిక్షణతో కార్యకర్తగా పార్టీకి బ్రహ్మాచారి చేసిన సేవలకు గాను.. జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గండమల్ల ఆనంద్ గౌడ్,జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా కమిటీని ప్రకటించగా బ్రహ్మాచారికి కార్యవర్గంలో చోటు దక్కింది,. బ్రహ్మాచారి ఈ సందర్భంగా మాట్లాడుతూ...పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నందుకు గాను నన్ను గుర్తించి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గండమల్ల ఆనంద్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్,ఎన్నికకు సహకరించిన మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ సాధినేని శ్రీనివాసరావు,ముఖ్య నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ నియామకం తనపై మరింత బాధ్యతను పెంచుతుందని తెలియజేశారు.

# పెద్దగాని సోమక్క చిత్రపటానికి పూలుచల్లి పెదగాని సోమయ్యని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**మహబూబాబాద్ జిల్లా:**

పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,తొర్రూర్ పట్టణ మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య తల్లి పెద్దగాని సోమక్క ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈ రోజు వారి ఇంటికి వెళ్లి సోమక్క చిత్ర పటానికి పూలుచల్లి సోమయ్యను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరుప్పుల మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు. ఈ సందర్భంగా సోమయ్యని,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ భాస్కర్.ఓడపెల్లి రవీందర్.గులాం రసూల్.బోనగిరి యాకస్వామి.రామచంద్రు నాయక్.దౌపటి రవి.దౌపటి నర్సయ్య.రతన్ పటేల్.ఉప్పల ఉప్పలయ్య.తోటకూరి రమేష్.నునావత్ నర్సింహ.మూడ వీరన్న.బానోత్ కిరణ్.చింత నిఖిల్.కాలువల నగేష్.కడబోయిన సోమయ్య.మూడ దేవేందర్.తోటకూరి యాదగిరి.తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






**నకిరేకల్ నియోజకవర్గం:**



నకిరేకల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో జరగనున్న ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆవిష్కరించారు.నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు.అనంతరం చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి సందేశం వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నన్నారు.



# టెంట్ డెకరేషన్ ఉ ఈవెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా వజ్జ నరేష్.. కార్యదర్శిగా అమర్.. కోశాధికారిగా ఉమా మహేశ్వర్ ఎన్నిక





**మణుగూరు, ఆగస్టు 12: (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల టెంట్ డెకరేషన్ ఉ ఈవెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.మణుగూరులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ ఎన్నికల్లో నాలుగు మండలాలకు చెందిన టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ రంగాలకు చెందిన 114 మంది యజమానులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా వజ్జ నరేష్, కార్యదర్శిగా అమర్, కోశాధికారిగా ఉమా మహేశ్వర్ (డాన్స్ మాస్టర్) ఎన్నికయ్యారు.నాలుగు మండలాలకు చెందిన టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. నూతన కార్యవర్గం టెంట్ డెకరేషన్, ఈవెంట్స్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు, సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. అసోసియేషన్‌లోని సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సభ్యుల హక్కులు, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం పనిచేయాలని పలువురు సభ్యులు కోరారు.ఎన్నికల సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వజ్జ నరేష్, కార్యదర్శి అమర్, కోశాధికారి ఉమా మహేశ్వర్‌లకు పలువురు సభ్యులు అభినందనలు తెలిపారు. నాలుగు మండలాల టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ రంగానికి చెందిన వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి- కట్టెల శివ

**నల్గొండ జిల్లా ఆగస్టు 12:- (అన్వేషనేత్రం)**

నేడు నల్లగొండ జిల్లాకి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ బక్కి వెంకటయ్యకి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాక్ నోటిఫికేషన్ వేయడం జరిగింది. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఏర్పడి



పదమూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ పీజీ ఉన్నత విద్య పూర్తి చేసుకొని ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జనాభా ఎనభై ఐదు లక్షలపై చిలుకు ఉన్నరూ కావున ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల లింగ స్వామి, సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, జిల్లా కోఆర్డినేటర్ వంగూరి ప్రశాంతి యాదవ్, దుర్గయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.






# మోతె మండల కేంద్రంలో అనుమాన స్థితిలో భార్యభర్తల మృతదేహాలు లభ్యం.

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :12 (అన్వేషనేత్రం):**

మోతే మండల కేంద్రము సమీపంలో జాతీయ రహదారి వెంట కాళ్ళు చేతులు కనిపించేలా భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మగ, ఆడ మృతదేహాలను పోలీసులు వెలికి తీశారు. సంఘటనా స్థలాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మృతదేహాలకు సంభందించిన సమాచారాన్ని స్థానిక ప్రజలు సంచారం ఇవ్వగానే డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృషా రెడ్డి, స్థానిక ఎస్ఐ, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతి దేహాలను వెలికితీయడం జరిగినది. మృతులు బీక్యాతండా కు చెందిన బూబా, నాగు గా గుర్తించడం జరిగినది, దీనిపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు





నమోదు చేశాము, ఎవరైనా కొట్టి చంపి ఇక్కడకు తెచ్చి పూడ్చి ఉంటారు అనే కోణంలో విచారణ చేస్తున్నాం, సంఘటనకు పల్పడ్డవారిని పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని వెల్లడించారు.

# దోసపాడు నుండి మంచినీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు

## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :12 ( అన్వేషనేత్రం):**

దోసపాడు నుండి సూర్యాపేటకు మంచినీటి సరఫరా పునరుద్ధరణ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం 40 వ వార్డులో 5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నాలుగు కల్వర్టుల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు చేపట్టినట్టు చెప్పారు. మిషన్ భగీర ద్వారా వచ్చే నీటి సరఫరా పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా పట్టణంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇటీవల నాగార్జునసాగర్ వరుణ యాగం సందర్భంగా ముఖ్యమంత్రిని కలిశామని ఆయన అన్నారు. 60 ఫీట్ల రోడ్ అండర్ పాస్ సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు కొణతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి , నరేందర్ నాయుడు, ఆలేటి మాణిక్యం, మద్దెబోయిన శ్రీనివాస్, నరేష్ పిల్లై ,వంశి, వెంకన్న, సంజయ్, వార్డు జవాను శ్రవణ్, వార్డు ఆఫీసరు పాల్గొన్నారు.







# ఒకే రకం పంట కాకుండా విభిన్న రకాల పంట మార్పిడితో రైతులకు లాభాలు

## రైతు పొలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ?రెండు ఎకరాల్లో ఆరు రకాల పంటలు వేస్తున్న రైతు వెంకటరెడ్డి

## ?అభినందించిన కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :12 ( అన్వేషనేత్రం):**

ఒకే రకం పంట వేసి నష్టపోకుండా విభిన్న రకాల పంటలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక రైతు పాశం వెంకటరెడ్డి పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ?ఈ సందర్భంగా పొలంలో సాగు చేస్తున్న పంటల వివరాలను, అనుసరిస్తున్న పద్ధతులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒకే రకం పంటపై ఆధారపడకుండా బీర, మిర్చి, బంతి, బెండ, దోస వంటి ఆరు రకాల పంటలను సాగు



చేస్తున్నట్లు తెలిపారు. ?ఎకరానికి తగ్గట్లుగా విభిన్న సాగు ?పంట దిగుబడి, మార్కెటింగ్ వివరాలను రైతు కలెక్టర్‌కు వివరించారు. 30 గుంటల్లో వేసిన మిర్చి పంట ద్వారా దాదాపు 10 టన్నులు, బీర ద్వారా 4 టన్నులు, బంతి పూల ద్వారా టన్నున్నర నుంచి 2 టన్నులు, అలాగే బెండ, దోస సాగు ద్వారా మరో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకే పంట వేసి నష్టపోయే కంటే, ఇలా విభిన్న పంటలు వేయడం ద్వారా నిరంతరం ఆదాయం పొందవచ్చని వెల్లడించారు. రైతు ఆదర్శవంతమైన సాగు పద్ధతులను కలెక్టర్ అభినందించారు.అదేవిధంగా శ్రీనివాస్ పురం గ్రామానికి చెందిన పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) సంపూర్ణ సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న ఐదు ఎకరాల డ్రాగన్ తోటను కూడా పరిశీలించారు. రైతుతో మాట్లాడి పంట దిగుబడి అంతర్గత పంటల గురించి తెలుసుకున్నారు. అంతర్గత పంటలు వేయడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని కలెక్టర్ రైతుకు సూచించారు. దీంతోపాటు గట్ల వెంట వివిధ రకాల చెట్లను నాటి వాటి ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఏడి ఏ రవి, ఎంఏఓ స్వర్ణ, తహసిల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అట్రాసిటీ బాధితులకు పెండింగ్ పరిహారం వెంటనే విడుదల చేయాలి



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు టీఎంయూ గౌరవ అధ్యక్షులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారి తల్లి గారైన పెదగాని సోమక్క గారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టి.ఎం.యు వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి వారు జు అశ్వద్ధామ రెడ్డి గారు, వారి వెంట రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య గారు, సోషల్ మీడియా రాజకుమార్ గారు, తొర్రూర్ డిపో సెక్రటరీ రవీందర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్నగారు, వెంకటేశ్వర్లు గారు, చైతన్య కుమార్ గారు, మల్లికార్జున్ గారు, బి కే స్వామి గారు, పద్మయ్య గారు మరియు రమేష్ తదితరులు నివాళులర్పించడం జరిగింది,.




సమాజాన్ని మంచి మార్గంలో నడిపించి స్వచ్ఛమైన భారతావనిని నెలకొల్పాలని కోరుకుంటూ..యువతి యువకులకు అందరికీ అంతర్జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తెలంగాణ బక్కి వెంకటయ్య గారికి విజ్ఞప్తి .....

నేడు నల్లగొండ జిల్లాకి ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ బక్కి వెంకటయ్య గారికి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎ్ష ర్ బ్యాక్ లాక్ నోటిఫికేషన్ వేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ పీజీ ఉన్నత విద్య కంప్లీట్ అయి ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జనాభా 85 లక్షలపై చిలుకు ఉన్నరూ కావున ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది ఎ్ష ర్ నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల లింగ స్వామి సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ జిల్లా కోఆర్డినేటర్ వంగూరి ప్రశాంతి యాదవ్ దుర్గయ్య రవి తదితరులు పాల్గొన్నారు .....



## కులాంతర వివాహ దంపతులకు రూ.2.50 లక్షల ప్రోత్సాహకం మంజూరు చేయాలి

**నల్లగొండ,ఆగస్టు 12 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని, కులాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.2.50 లక్షల ప్రోత్సాహక నగదును మంజూరు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుడు జిల్లా శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో 102 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి 130 మంది బాధితులకు పరిహారం పెండింగ్‌లో ఉందని వారు తెలిపారు. నిధులు విడుదల కాకపోవడంతో బాధిత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అట్రాసిటీ హత్యల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని, చట్ట ప్రకారం అందాల్సిన పరిహారం సకాలంలో అందకపోవడం బాధాకరమని అన్నారు. హత్య కేసుల్లో బాధిత కుటుంబాలకు పూర్తి పరిహారంతోపాటు పునరావాస సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా కుల వివక్షను అధిగమించి కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులను ప్రోత్సహించేందుకు



ప్రభుత్వం ప్రకటించిన రూ.2.50 లక్షల నగదు సాయం అనేక మందికి ఇంకా అందలేదని తెలిపారు. జిల్లాలో సుమారు 250 మంది దంపతులకు ఈ ప్రోత్సాహకం పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి జంటకు ఎలాంటి జాప్యం లేకుండా నగదు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ కేసులపై జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కేసులవారీగా పరిహారం వివరాలతో జాబితా రూపొందించాలని, నిధుల విడుదలలో జాప్యానికి కారణాలను గుర్తించి కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధితుల కేసుల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని కోరారు. అట్రాసిటీ చట్టం అమలుపై రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహించి, పెండింగ్ పరిహారాల చెల్లింపునకు అవసరమైన నిధులు కేటాయించాలని సూచించారు. బాధితులకు చట్టపరమైన హక్కులు, పరిహారం, పునరావాసంపై జిల్లాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అట్రాసిటీ హత్యల్లో బాధిత కుటుంబాలకు చట్టప్రకారం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి, డబుల్ బెడ్‌రూం ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం తదితర పునరావాస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చట్టం కల్పించిన రక్షణ, పరిహారం, పునరావాసం కాగితాలకే పరిమితం కాకుండా సకాలంలో అమలు చేసినప్పుడే బాధితుల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని నాయకులు అన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా కుల వివక్ష నిర్మూలనకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, బాధితులు, కులాంతర వివాహ దంపతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, అధ్యక్షుడు కొండేటి శ్రీను, సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్‌కుమార్, ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ, తక్కెళ్లపల్లి శ్యామ్, బొంగరాల వెంకన్న, మాతంగి రవికుమార్ పాల్గొన్నారు.




**జాజిరెడ్డిగూడెం ఆగస్టు 12(అన్వేషనేత్రం):**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లోని రెండవ దశ నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు జాజిరెడ్డిగూడెం మండల తాసిల్దార్ గారికి విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కన్వీనర్ దబ్బేటి యాదగిరి, కమిటీ మెంబర్స్ పి.నరసింహచారి, కోటమర్తి వీరయ్య, నల్లగంటి వెంకన్న, మల్లయ్య, బిక్షం, నోముల వెంకటేశ్వర్లు మొహమ్మద్ ఫజల్ ఖాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేతేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిరసన



**కేతపల్లి ఆగస్టు12 (అన్వేషనేత్రం):**

పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండవ దశ పోరాటం లో భాగంగా నేడు నల్గొండ జిల్లా కేతేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామం లో నిరసన కార్యక్రమం నిర్వహించి, తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కాశిమల్ల నాగయ్య, దామెర సైదులు, కె. వెంకటయ్య మాట్లాడుతూ.. పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని ప్రధానంగా పీ ఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి 01-07-2023 నుంచి అమలు చేయాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డీఏ ను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయలని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని అలాగే ప్రతి పాఠశాలకు అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలని, అశాస్త్రీయమైన జీఓ నం. 25 ను రద్దు చేయాలని, కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, గురుకులాలన్నింటినీ ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తేవాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ అమలు చేయాలని,2016 వేసవిలో మధ్యాహ్న భోజనం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, స్థానికత కోల్పోయిన 317 జిఓ బాధితులకు న్యాయం చేయాలని తదితర అంశాల్ని డిమాండ్ చేశారు పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలిగించే బోధనేతర పనులను తగ్గించాలని, విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులను బోధన నుంచి దూరం చేయరాదని, విద్యాశాఖలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలని కూడా కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆగస్టు 29న హైదరాబాద్‌లో వేలాది మంది ఉపాధ్యాయులతో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్, టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పి.జయసాగర్,వంటెపాక రఘు,యానాల నర్సిరెడ్డి,వెంకటేశం, ఏకుల యాదగిరి,వీర్లపాటి గోపయ్య, ఐ. మనోహర్, పోలేపాక రమేష్, గజ్జి శంకరయ్య, షేక్ సైదులు, ఎ. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్ చేయూత

### రూ.95.90 లక్షల మూడో, తుది విడత నిధుల చెక్కు అందజేత

**అన్వేషనేత్రం, ఆగస్టు 12 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్--7వ దశ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ.95,90,802ల మూడో, తుది విడత నిధుల చెక్కును కేటీపీఎస్--7వ దశ చీఫ్ ఇంజనీర్ బి. శివరామ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్‌కు బుధవారం అందజేశారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ యు. గోపతి పాల్గొన్నారు. కేటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ నుంచి గిరిజన ప్రాంతమైన జగన్నాథపురం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.2,39,70,802 నిధులను కేటాయించారు. ఇప్పటికే విడతల వారీగా నిధులు విడుదల కాగా, తాజాగా మూడో, తుది విడతగా రూ.95,90,802ల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు.





ప్రభుత్వ రంగ సంస్థలు సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కేటీపీఎస్--7వ దశ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయితే పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలతో పాటు విద్యుత్ వెలుగులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. తద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# ఐపీఎల్ ట్రేడింగ్‌లో హార్దిక్ పాండ్యా హవా..

ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ నుంచి పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్చలు జరగలేదట. గుజరాత్ టైటాన్స్ జట్టును మొదటి సీజన్లోనే విజేతగా, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలబెట్టిన హార్దిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్‌లో మాత్రం స్థిరమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మూడు సీజన్లలో ఒకేసారి ప్లే ఆఫ్స్ చేరాడు. కానీ ఫాస్ట్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా, టీమ్‌కు మంచి బ్యాలెన్స్ తెచ్చే లీడర్‌గా ఐపీఎల్‌లో అతడికి మంచి డిమాండ్ ఉంది. అందుకే ఫ్రాంచైజీలు హార్దిక్ కోసం పోటీ పడుతున్నాయి. ముంబై ఒకవేళ ట్రేడింగ్ చేసే యోచనలో ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అక్షర్ పటేల్‌తో స్వాప్ చేసుకోవచ్చనే చర్చ సాగుతోంది. అక్షర్ రాకతో ముంబై స్పిన్ విభాగం బలపడటమే కాకుండా విదేశీ ఆల్‌రౌండర్లపై ఆధారపడటం తగ్గుతుంది. అయితే, తమ స్టార్ ఆల్‌రౌండర్‌కు ప్రతిఫలంగా అగ్రశ్రేణి భారతీయ బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే కోరాలని ముంబై భావిస్తోంది. కేకేఆర్ ఫ్రాంచైజీ కామెరూన్ గ్రీన్‌ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ రాబోయే యాషెస్ సిరీస్ దృష్ట్యా అతని లభ్యతపై అనుమానాలు ఉండటంతో ముంబై సుముఖంగా లేదు. అటు సీఎస్కే విషయానికొస్తే, నూతన ఓవర్సీస్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై నిర్ణయం తీసుకుంటామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు. ఐపీఎల్‌లో ఒక ఆనవాయితీ ఉంది, అదేంటంటే -- ట్రేడింగ్ ద్వారా ప్రత్యర్థి జట్లను బలంగా మార్చకూడదు. పాండ్యా ఫామ్ అంత గొప్పగా ఏమీ లేనప్పటికీ, అతడు వేరే జట్టులోకి వెళ్తే ఆ జట్టు అత్యంత ప్రమాదకరంగా మారుతుందని ముంబై ఇండియన్స్‌కు తెలుసు. అందుకే వేరే జట్టును బలోపేతం చేసే కంటే, తమ జట్టుకు గరిష్ఠ ప్రయోజనం చేకూరే ప్రతిపాదన వస్తేనే పాండ్యాను వదులుకోవాలని ముంబై భావిస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని సీఓఈలో ఫిట్‌నెస్ సాధిస్తున్న హార్దిక్, తన భవిష్యత్తుపై ముంబై నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాడు!










# రిషభ్ పంత్ విలక్షణ ప్రవర్తన..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదు. తన బ్యాటింగ్‌తోనే కాకుండా చేష్టలతోనూ అతడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. తాజాగా శ్రీలంక లెవెన్‌తో జరిగిన వార్మప్ మ్యాచులోనూ అదే జరిగింది. కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ తన బ్యాటింగ్ శైలితోనే కాక, ఫుట్‌బాల్ నైపుణ్యాలతోనూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే పెవిలియన్ చేరిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలో అత్యంత జాగ్రత్తగా ఆడాడు. ఎంతలా అంటే.. మొదటి 21 బంతుల వరకు పరుగుల ఖాతానే తెరవలేదు. ధాటిగా ఆడే పంత్ ఇలా సుదీర్ఘంగా డిఫెన్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఆశ్చర్యపోయాడు. అయితే క్రీజులో కుదురుకున్నాక పంత్ తన అసలు రూపాన్ని బయటకు తీశాడు. శ్రీలంక బౌలర్లు కేశవ నువంత, దిలుమ్ సుదీరల బౌలింగ్‌లో విరుచుకుపడుతూ మూడు భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. పంత్ సిక్సర్ల హోరును అడ్డుకోవడానికి స్పిన్నర్ సుదీర వైడ్ లెగ్ స్టంప్ దిశగా బంతులు వేయడం ప్రారంభించాడు. అయితే ఆ బంతులను వదిలేయకుండా, పంత్ తన కాళ్లతో ఫుట్‌బాల్ ప్లేయర్‌లా బంతిని వెనక్కి తన్నుతూ విన్యాసాలు చేశాడు. పంత్ చేసిన ఈ క్రేజీ పని చూసి మైదానంలోని ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించి గాలే టెస్టుకు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లు శ్రమించినప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. ఆగస్టు 15న గాలే వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA





# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.




# మహేశ్ బాబు ఎఐ వీడియో షేర్ చేసి వంగా

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన మహేశ్ బాబు ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. సూపర్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా అందరూ విషెస్ చెప్పగా.. సందీప్ ఓ ఏఐ వీడియోతో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి మహేశ్ కూడా ఫిదా అయ్యారు. దివంగత లెజండరీ నటుడు కృష్ణ 'కిరాయి కోటిగాడు' సినిమాలో చెప్పిన ఐకానిక్ డైలాగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సందీప్ రీక్రియేట్ చేశారు. ఈ వీడియోతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాపై గతంలో జరిగిన చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్ట్‌పై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక తనకు బర్త్‌డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేశ్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.

# హుషారు పిట్టలు ట్రైలర్ విడుదల

అన్షు, వాసవి గణెళిశన్ జంటగా రూపొందిన చిత్రం 'హుషార్ పిట్టలు'. బిక్షు దర్శకుడు. వెంకట్ యాదవ్ నిర్మాత. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు 'ఏ ప్రేమ కావాలి.. కన్నవాళ్లదా.. ప్రేమించిన వాళ్లదా..' ఆలోచింపచేస్తున్నాయి.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434